చంద్రబాబు అరెస్టు పుకార్లే

ఎస్పీ రిషాంత్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చంద్రబాబు నాయుడ్ని కుప్పంలో అరెస్టు చేసేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయని, ఏ క్షణంలోనైనా అరెస్టు చేస్తారంటూ సోషియల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో ఏలాంటి వాస్తవం లేదని గురువారం ఒక ప్రకటనలో జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇలాంటి బూటకపు వార్తలను నమ్మవద్దని, నారా చంద్రబాబు నాయుడు యథావిధిగా తన కార్యక్రమంలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.

లాఠీఛార్జ్‌కు నిరసనగా

చంద్రబాబు పాదయాత్ర

- భారీగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు
- గుడిపల్లి మండల నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం

పాదయాత్రలో చంద్రబాబు

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటనలో భాగంగా శాంతిపురంలో జరిగిన లాఠీఛార్జికి నిరసనగా గురువారం ఆర్ అండ్‌బి గెస్ట్‌హౌస్ నుంచి ఎంఎం.మహల్ వరకు నిరసన పాదయాత్ర నిర్వహించారు. చంద్రబాబు వెంట భారీగా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇది వరకు కనీవినీ ఎరగని రీతిలో జనసమూహం ఆయన వెంట పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో తుగ్లక్ పాలనకు శరమగీతం పాడాలని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఎప్పుడో బ్రిటిష్ పరిపాలనలో ఉన్నటువంటి చట్టాన్ని తీసుకుని వచ్చి రోడ్ షోలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవ చేశారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటన చేసి ప్రజల సమస్యలు తెలుసుకునే హక్కు ఎమ్మెల్యేగా తనకు ఉందని అన్నారు. వైయస్సార్సీపి నాయకులు ఎన్ని కుప్పిగంతలు వేసిన కుప్పం నియోజకవర్గంలో గెలవలేరని, ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా ఉన్నానని అన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని అభివద్ధి చేసిన నాయకుడిగా ప్రజల మధ్య తిరిగే అర్హత తనకు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రపంచ చిత్రపటంలో కుప్పంని తీసుకోరావడం తన ఘనతేనని ఉద్ఘాటించారు. కుప్పం నియోజకవర్గంలో మూడున్నర సంవత్సరాలలో వైసిపి నాయకులు చేసిన అభివద్ధి ఏమిటని ప్రశ్నించారు..? బటన్లు నొక్కడం తప్ప చేసిన ఘనత ఏమిటని ఆయన అన్నారు. వైసిపి నాయకులు ప్రగల్బాలు పలకడం తప్ప కుప్పం నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాలని అన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వని దుస్థితిలో మన రాష్ట్రం ఉందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు ఆలోచన చేయాలన్నారు. సిగ్గు లేకుండా పెన్షన్ వారోత్సవాలు అనే పేరుతో పెన్షన్లు పెంచామని ప్రగల్బాలు పలుకుతున్న నాయకులు కేవలం రెండిన్నర సంవత్సరములో రూ.750లు మాత్రమే ఇస్తూ అవ్వ,తాతలను ఏమారుస్తున్నారన్నారు. తాను ఉన్నప్పుడే రూ.2000లను పెన్షన్లుగా ఇచ్చానా లేదా అని ప్రజలను అడిగారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి కుతంత్రాలను గమనించి అప్రమత్తంగా ఉండాలని సందేశం ఇచ్చారు.

గుడిపల్లి మండల నాయకులకు దిశా నిర్దేశం

గుడిపల్లి: మండలంలోని యూనిట్, సెక్షన్ ఇన్‌ఛార్జిల సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే చంద్రబాబు నాయుడు గురువారం ఎంఎం మహాల్ ప్రాంగణంలో దిశానిర్దేశం చేశారు. రాబోయే కాలం ఎలక్షన్ కాలమని కావున ప్రజల మధ్యలో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు లేవనెత్తుతూ వారి సమస్యల పరిష్కార మార్గాలను చూపాలన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వ దుర్మార్గ పాలన ప్రజలకు తెలియజేయాలని, రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను తెలియజేస్తూ ప్రజలను చైతన్యం చేయాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న తుగ్లక్ పరిపాలన పోవాలంటే ప్రతిఒక్క కార్యకర్త గ్రామాల్లో పనిచేయాలని, ప్రజల మధ్యలో ఉంటూ ప్రజలకు సందేశం ఇవ్వాలన్నారు. నాయకులకు, కార్యకర్తలకు వ్యక్తిగత గొడవలను ప్రజల మధ్యలో రుద్దకూడదని అలాంటి నాయకుల, కార్యకర్తల లిస్టు తన వద్ద ఉందని అలాంటి వ్యక్తులు తన దష్టిలో ఉన్నారని వారికి కూడా తగిన గుణపాఠం చెబుతానని హెచ్చరించారు. కష్టపడి పనిచేసే వ్యక్తులకు తెలుగుదేశం పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని, అది ప్రతిఒక్కరు గమనించాలని కోరారు. దీనిని దష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరూ పనిచేయాలని, కుప్పం నియోజకవర్గంలో ఎవరు ఎలా పనిచేస్తున్నారో తనకు ప్రతినిత్యం సమాచారం అందుతుందని అన్నారు. కావున ప్రతిఒక్కరు పార్టీ బలోపేతానికి కషి చేయాలని పేర్కొన్నారు.

గుడిపల్లిలో..

'చీకటి' చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్రంలో ఊరేగింపుల మీద రోడ్‌షోల మీద బ్రిటీష్ చట్టం ప్రకారం నిషేధం విధించిన ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను హరించిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు తెలిపారు. దీనిపై రాష్ట్ర వ్యాపంగా ప్రతిఘటన వచ్చిందని పేర్కొన్నారు. నల్లచట్టాన్ని ఉపసంహరించుకోకపోతే మరింత వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజల నుండి ప్రతిఘటన వచ్చే కొద్దీ దాన్ని అణచివేయడనికి ప్రజలపై మరిన్ని ఆంక్షలు విధిస్తున్నారని పేర్కొన్నారు. జిఓ నెంబరు ఒకటిని 1861 పోలీసు చట్టం ప్రకారం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారని, అది చెల్లదని గతంలోనే సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని వివరించారు. ఈ జీవోను ఉపసంహరించుకునే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ నిరసన

రాష్ట్రం ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జీవోకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సిపిఐ పట్టణకార్యదర్శి గోపీనాథ్ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో తీసుకెళ్లితే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాలు తెలుస్తుందని ఉద్దేశంతో ప్రతిపక్ష పార్టీలు గొంతు నొక్కడానికి చీకటి జీవోలు తీసుకొచ్చిందని తీవ్రంగా విమర్శించారు.

జగన్ సర్కార్‌కు రోజులు దగ్గర పడ్డాయి :టిడిపి

ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తూ తీసుకొచ్చి జీవో నెంబర్ 01తో జగన్ సర్కార్‌కు రోజులు దగ్గరపడ్డాయని తెలుగుదేశం నాయకులు దొరబాబు, సురేంద్రకుమార్, మోహన్‌రాజ్‌లు అధికార పార్టీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక టిడిపి జిల్లా పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి దొరబాబు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలను అడ్డుకొనేలా వైసిపి చీకటి జీవోను తీసుకొచ్చిందన్నారు. జగన్ ప్రభుత్వతీరు బ్రిటీష్ పాలనను తలపించేలా ఉందని ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరి ఉందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. పోలీసుల నిర్భందాలకు తెలుగుదేశం బయపడే ప్రస్తకి లేదన్నారు. ప్రజా సమస్యలను నిరసనల ద్వారా జనంలోకి తీసుకుపోతమన్నారు.

ఎస్ఆర్‌పురం: మండల కేంద్రమైన ఎస్ఆర్.పురంలో వైఎస్ఆర్సిపి చీకటి జీవో రద్దు చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో భారీ ఎత్తున చిత్తూరు- పుత్తూరు రోడ్డు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రోడ్‌షోలో, ర్యాలీలు, సమావేశాలకు వస్తున్న ప్రజాస్పందనను చూసి జీర్ణించుకోలేక, ఓటమి భయంతో వైసిపి ప్రభుత్వం తెచ్చిన చీకటి జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పొన్న దామోదర్, కామసాని నిరంజన్‌రెడ్డి, కేఎం.రవి, హేమాద్రి యాదవ్, సిద్ధయ్య శెట్టి, నాగరాజు, బోడపటి బాలాజీనాయుడు, కుమార్, వెంకటాచలం, ధనంజయ నాయుడు, పుల్లూరు బాబు, మహబూబ్ బాషా, పుల్లూరు దాము, మాధవ నాయుడు, మోహన్ నాయుడు పాల్గొన్నారు.

నగరి: నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ గాలి భానుప్రకాష్ ఆదేశాల మేరకు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, కుప్పం ఎమ్మెల్యే నారా చంద్రబాబు నాయుడుని కుప్పం పర్యటనలో పోలీసులు అడ్డుకోవడాన్ని ఖండిస్తూ, ప్రజల గొంతు నొక్కే జీవో ఆర్టీ నెం 01ను రద్దు చేయాలని కోరుతూ నగరి టౌన్ నందు అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపినాయకులు నిరసన చేపట్టారు.

నగరిలో

జీవో ప్రతులను దగ్ధం చేసిన టిడిపి నాయకులు

పలమనేరు: పట్టణంలోని పద్మశ్రీ సర్కిల్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ప్రభుత్వం కొత్తగా జారీ చేసిన జీవో నెం.1 ప్రతులను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం చీకటి జీవోలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నదన్నారు. సుబ్రహ్మణ్యం గౌడు, గ్యాస్ నాగరాజు, మదన్, శ్రీధర్, మాబాష, సుధాకర్, వెంకటరమణ, అస్లాం, భాస్కర్, శీను, సుబ్బు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో

మౌలిక వసతులు వేగవంతం చేయండి

డిప్యూటీ సీఎం నారాయణస్వామి

జగనన్న కాలనీని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు చేపడుతున్న జగనన్న కాలనీల్లో మౌలిక వసతులను వేగవంతంగా పూర్తిచేయాలని డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి అన్నారు. గురువారం పద్మసరస్సు సమీపంలో నిర్మాణాలు చేసిన జగనన్న కాలనీని మంత్రి సందర్శించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి మానస పుత్రికగా నిలుస్తున్న జగనన్న కాలనీల్లో విద్యుత్, మురుగు నీటికాలువలు, తాగునీటి సౌకర్యాలు వంటి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు చేపట్టికొని వారికి ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని, అలాంటి వారిని గుర్తించి మహిళా సంఘాల ద్వారా రూ.60వేలు వడ్డీలేని రుణం అందించి నిరుపేదలు కూడా పక్కాగహాలు నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. అనంతరం జగనన్న కాలనీలో నివాసాలు ఉంటున్న వారిని వసతులపై అడిగి తెసుకున్నారు. దీంతో లబ్ధిదారులు పలువురు మాట్లాడుతూ సుమారు 15 సంవత్సరాల పాటు కాలువ గట్లపై గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్న తమకు ఇంటి స్థలం మంజురు చేసి పక్కాగహం నిర్మాణం చేసి ఆదుకున్న జగనన్నకు ఎప్పటికీ రుణపడి ఉంటామని వారి ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. పేదల అభివద్ధి కోసమే నిత్యం పరితపిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమేనని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. మంత్రి వెంట ఎంపీపీ లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పురంధర్, నాయకులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 11న జాతీయ లోక్‌అదాలత్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ

విలేకరులు సమావేశంలో మాట్లాడుతున్న న్యాయమూర్తి కరుణకుమార్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సుప్రీంకోర్టు వారి ఆదేశానుసారం దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 11న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలో కూడా ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ ఐ.కరుణ కుమార్ తెలిపారు. గురువారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఆధ్వర్యంలో కార్యక్రమ నిర్వహణ చేయడం జరుగుతున్నదని, న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ, పారా లీగల్ వాలంటీర్లు, ఇతర సంబంధిత విభాగాల శాఖలు సమన్వయంతో ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. లోక్ అదాలత్‌లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 9,801 కేసులను గుర్తించి, నోటీసులు ఇచ్చి మధ్యవర్తిత్వం చేయడం జరుగుతున్నదని తెలిపారు. ప్రీలోక్ అదాలత్ సెషన్ల ద్వారా ఇరు కక్షిదారులతో చర్చించి వివాదాలకు పరిష్కారం చూపే కషి చేస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా న్యాయ సేవాధికార సంస్థ కల్పిస్తున్న ఫ్రంట్ ఆఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

భూసేకరణను వేగవంతం చేయాలి

రోడ్లు, భవనాలశాఖ కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారులకు సంబంధించి భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తిచేసి అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వ రోడ్లు భవనాల కార్యదర్శి పిఎస్.ప్రద్యుమ్న అన్నారు. గురువారం కార్యదర్శి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో జాతీయ రహదారుల పనులకు సంబంధించి భూసేకరణకు తీసుకుంటున్న చర్యల గురించి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో భారీ ప్రాజెక్టులు అమలు జరుగుతున్నాయని, పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తిచేసి వారికి వెంటనే అప్పగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో చిత్తూరు - నాయుడుపేట వరకు గల ఆరులైన్ల రహదారిలో చిత్తూరు జిల్లాలో భూసేకరణ పూర్తి అయిందని, రోడ్డు ఏర్పాటు కూడా పూర్తి అయిందని తెలిపారు. అదేవిధంగా బెంగళూరు చెన్నైఎక్స్‌ప్రెస్ హైవేలో కొంతవరకు మాత్రమే పెండింగ్‌లో ఉందని భూసేకరణ, భూపరిహారం దాదాపుగా పూర్తి కావచ్చిందని వివరించారు. చిత్తూరు-తచ్చురు రహదారిలో మరో ఏడు కిలోమీటర్లు మాత్రమే అప్పగించాల్సి ఉందని త్వరలో ఈకార్యక్రమం పూర్తిచేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే తచ్చురు రహదారి నుంచి డిఆర్‌డిఓ ప్రాజెక్టుకు, చిత్తూరు- నాయుడుపేట ఆరులైన్ల రహదారి నుంచి కాణిపాకంకు రహదారి కావాలని పలు విజ్ఞప్తులు రావడం జరిగిందని దీనికి సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వస్తే భూసేకరణ పనులు ప్రారంభించగలమని జిల్లా కలెక్టర్ కార్యదర్శికి వివరించారు. చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేలో దాదాపు 85శాతం పూర్తిచేసి అప్పగించడం జరిగిందని వేగంగా పనులు జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా చిత్తూరు- తచ్చూరు రహదారికి సంబంధించి కూడా భూసేకరణ పూర్తిచేసి అప్పగిస్తామని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణ్

హామీలు అమలు చేస్తున్న ఏకైక సీఎం జగన్మోహన్ రెడ్డి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



ప్రజాసమస్యలు వింటున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- సోమల : ఎన్నికల సమయంలో జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి అయిన తరువాత తుచాతప్పకుండా నెరవేర్చారని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన నవరత్నాల పథకాల ద్వారా కుల, మత బేధాలు, పార్టీలు చూడకుండా ప్రతిఒక్కరికి అర్హత ఒక్కటే ప్రామాణికంగా పథకాలను అందజేసినట్లు తెలిపారు. గురువారం సోమల మండలంలోని అన్మెమ్మగారిపల్లె, పెద్ద ఉప్పరపల్లె, ఆవులపల్లె, నంజంపేట, సోమల గ్రామపంచాయతీలలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. పర్యటనలో భాగం పలు అన్నెమ్మగారిపల్లి పంచాయతీ టిఎం.గొల్లపల్లి వద్ద రూ.17.50లక్షలతో నిర్మించిన వెల్నెస్, రూ.8.50లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనం, ఆర్వో ప్లాంట్, పెద్ద ఉప్పరపల్లిలో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయ భవనాన్ని, సోమల దళితవాడలో రూ.8.50లక్షలతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు. పల్లెబాట కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి పర్యటనలో ప్రతిగ్రామంలో మహిళలు హారతి పట్టి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కూడా మండలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అధికారులను ఆదేశించి పరిష్కరించడం జరిగిందన్నారు. రాజకీయ నాయకులు కేవలం ఓట్లు వేసే వారికి మాత్రమే పథకాలు అందించేవారని కాని ఓటు గురించి ఆలోచిం పథకాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చాలని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరుగుతుందని, బాబు వస్తే జాబు వస్తుందని చెప్పి మహిళ, రైతు రుణాలు మాఫీ అని చెప్పి మోసం చేసిన ఘనత చంద్రబాబుదని అన్నారు. ఆయన చేసిన అప్పులు బ్యాంకుల్లో అట్లే ఉన్నాయని వడ్డీ పడుతూనే ఉందన్నారు. ఇది కరువు పీడిత ప్రాంతం అని ఆలోచన చేసి గండికోట నీటిని హంద్రి నీవా ద్వారా అందించేందుకు ఎర్పాట్లు చేశామని తెలిపారు. ఇప్పటికే ముదివేడు, సుగాలిమిట్ట, ఆవులపల్లెలలో ప్రాజెక్టులు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించుకోవాల్సిన భాద్యత మనపై ఉందని ఉన్నారు. పల్లెబాట పర్యటనలో మంత్రికి పలువురు స్వయంగా సమస్యలను తెలియజేశారు. పెంచిన పింఛన్ మొత్తాన్ని ఆయన పలువురు వద్ధులకు వికలాంగులకు అందజేశారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వర్షాలు ముగిసాయి.. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, ఆరోగ్య కార్యదర్శి, ఆశా కార్యకర్తలు సమన్వయంతో ముందస్తు చర్యలు పక్కాగా చేపట్టాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆదేశించారు. గురువారం ఉదయం కమిషనర్ ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులతో కలిసి 33వ వార్డు పరిధిలో విస్తతంగా పర్యటించారు. స్థానికంగా డెంగీ కేసు నమోదు కావడంతో సదరు గహంతో పాటు, పరిసర గహాలను, ప్రాంతాలను తనిఖీ చేశారు. ఇంటింటికీ వెళ్లి నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను పరిశీలించి దోమ లార్వాలను గుర్తించి నాశనం చేయించారు. అనంతరం సీజనల్ వ్యాధులపై వార్డులో ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అలాగే సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై వార్డ్ కార్యదర్శులు, వాలంటీర్లకు మార్గ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎంహెచ్‌ఓ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ చిన్నయ్య, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పనులు నిర్వహించాలి : జెసి

నాడు- నేడు పనులు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసిస్తే మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దబడతారని భావించి నాడు- నేడు పనులను భారీఎత్తున చేపట్టడం జరిగిందని పనులను పారదర్శకంగా నిర్వహించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. గంగాధరనెల్లూరు మండలంలోని ముసలయ్య గారిపల్లి, పాపిరెడ్డి పల్లి పాఠశాలలలో జరుగుతున్న రెండవ విడుదల నాడు- నేడు పనులను జాయింట్ కలెక్టర్ గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన హెడ్‌మాస్టార్లు, తల్లిదండ్రుల కమిటీలతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అపూర్వమైన అవకాశం ఇవ్వడం జరిగిందని, ఇటువంటి అపూర్వమైన అవకాశం ద్వారా విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అభ్యసించే విధంగా పాఠశాలలు తీర్చేదిద్దబడుతున్నాయని తెలిపారు. పాఠశాలకు కావాల్సిన పనులను మీరే ఎంపిక చేసుకోవడం జరిగిందని, ప్రభుత్వం మంజూరు చేసిన తర్వాత పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కొన్ని పరికరాలు సెంట్రల్ పెక్యూర్మెంట్ విధానం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. మిగతా పరికరాలను కొనుగోలు చేసి వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యకు మన రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ఆశయం మేరకు ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆ విధంగా తగుచర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు ఎంపీడీవో శ్రీదేవి, ఇంజనీరింగ్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

మీ బిడ్డగా జగనన్నను ఆదరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి- వికోట: ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి విడతల వారి పించన్లను పెంచి లబ్ధిదారులకు అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తమ ఇంటి బిడ్డలా ఆదరించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన వికోటలోని భారత్ నగర్ సచివాలయ పరిధిలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పనితీరును అడిగి తెలుసుకున్నారు. పెంచిన పింఛన్లతోపాటు ప్రభుత్వపరంగా అందిస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలు జగనన్న ఇండ్ల నిర్మాణం సచివాలయ పరిధిలో అందుతున్న సేవలు సిబ్బంది వాలంటీర్ల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పిఎన్.లక్ష్మి, రాష్ట్ర వైసిపి కార్యదర్శి పిఎన్. నాగరాజు, ఎంపీపీ యువరాజ్, వైస్ ఎంపీపీ తమిమ్ ఖాన్, రాష్ట్రరోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బాల గురునాథ్, వి.కోట ఉపసర్పంచ్ అక్మల్ పాల్గొన్నారు.

సదుం ప్రభుత్వాసుపత్రి తనిఖీ

ప్రజాశక్తి-సోమల: సదుంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్యాధికారి ప్రకాశం గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పలు వ్యాధులకు చికిత్స పొందుతున్న రోగులను ఆయన పరామర్శించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. అనంతరం నడిగడ్డ గ్రామంలో జరుగుతున్న ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమానికి హాజరై అక్కడ గ్రామస్థులతో, రోగులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఉద్దేశంతో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని చేపట్టిందని.. కార్యక్రమంతో ఆసుపత్రి పరిధిలోని గ్రామాలలో 104 వాహనం ద్వారా ప్రజల వద్దకు వెళ్లి వైద్య సేవలు అందించడం.. మందులు, మాత్రలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో వైద్యాధికారులు చరణ్, శ్రీధర్, ఎపిడమాలసిస్ట్ శ్రీవాణి, సూపర్‌వైజర్లు నీలకంఠ, ఉదయ భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: నూతన సంవత్సరం , సంక్రాంతి పండగలు పురస్కరించుకొని తెట్టుగుంటపల్లి, తోటానపల్లి గ్రామాల యువత ఆధ్వర్యంలో సంక్రాంతి క్రికెట్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. గురుసాల కిషన్‌చంద్, నాగార్జున పోటీలను ప్రారంభించి మాట్లాడారు. భోజన ఏర్పాట్లు చేపట్టిన శ్రీ వెంకటేశ్వర సూపర్ మార్కెట్ అధినేత నరేష్‌ను సన్మానం చేశారు. కార్యక్రమంలో వినోద్, లక్ష్మణ్, పవన్, బాలాజీ, తేజ, వెంకటరత్నం, రెడ్డికుమార్, సుబ్రహ్మణ్యం, హరికష్ణ, మునేంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ ఉపాధి పనులు

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో మంజూరైన జాబ్ కార్డ్ ఉన్న కుటుంబానికి ఏడాదికి వంద రోజులు పనులు కల్పించాలని

ఎంపీడీవో విద్యావతి తెలిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీవో బాల ఆధ్వర్యంలో సిబ్బందితో సమీక్షించారు. ప్రస్తుతం పండ్ల తోటల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. రోజుకు రెండుసార్లు ఆన్‌లైన్‌లో పనులు చేస్తున్న కూలీల వివరాలను అప్‌లోడ్ చేయాన్నారు. కార్యక్రమంలో జేఈ అనూష, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సంగ్రహణాత్మక పరీక్షల పరిశీలన

ప్రజాశక్తి-వెదురుకుప్పం: వెదురుకుప్పం ఎంఈవో విజయకుమార్

స్థానిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న సంగ్రహణాత్మక పరీక్షలను గురువారం సందర్శించారు. పరీక్షలు జరుగుతున్న విధి విధానాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలతో రాణించాలని ఆయన కోరారు. అనంతరం గత సంవత్సరం అతి తక్కువ సెలవులు పెట్టిన ఉపాధ్యాయులు శ్యామల, జ్యోత్స్న, మస్తాన్, శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ గౌతమ్‌లను ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డితో కలసి సన్మానించారు. ఇటీవల తిరుపతిలో సావిత్రిబాయి పూలే అవార్డును తెలంగాణ గవర్నర్ తమిళసై చేతుల మీదుగా అవార్డు తీసుకున్న గంజాం భ్రమరాంబను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పుత్తూరు మురళీరెడ్డి, ఉమామహేశ్వర్, వేణుగోపాల్, గోపాల్, శంకర్ డాక్టర్ బండి ప్రభాకర్ రెడ్డి, మునిరత్నం, కమలనాభన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగానంద జయంతి ఉత్సవాలు

ప్రజాశక్తి-శాంతిపురం

మండల పరిధిలోని పూతగానిపల్లె వద్ద ఉన్న పరమహంస యోగానంద విద్యాలయలో పరమహంస యోగానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 నుంచి 11 గంటల వరకు శ్రీ శ్రీ పరమహంస యోగానంద గురించి ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యాలయ జాయింట్ కరస్పాండెంట్ రాధాకష్ణన్, ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ పరమహంస యోగానంద గురించి విద్యార్థులకు తెలియజేశారు .కార్యక్రమంలో భక్తులు గణపతిశాస్త్రి, రెస్కో మాజీ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి , నారాయణ శెట్టి , చంద్రశేఖర్, కోదండప్ప , తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విషజ్వరాల పట్ల అవగాహన కల్పించండి

ప్రజాశక్తి- యాదమరి

ప్రాణాంతకమైన జ్వరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు అన్నారు. గురువారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మోర్దానపల్లి గ్రామంలో డెంగీ పాజిటివ్ కేసు నమోదు కావడంతో జిల్లా మలేరియా అధికారి గ్రామానికి విచ్చేశారు. గ్రామంలోని పలు గహాలను ఆయన సందర్శించారు. అనంతరం రచ్చబండ వద్ద గ్రామస్తులను సమావేశపరిచారు. యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ఏఎంఓ రామచంద్రారెడ్డి, సబ్‌యూనిట్ ఆఫీసర్ పీరుసాబ్, సూపర్వైజర్లు లక్ష్మీపతి, నారాయణ, మహిళా ఆరోగ్యకార్యకర్త విమల, ఆశాకార్యకర్త అనసూయ గ్రామస్తులు ఉన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అర్హులైన ప్రతి ఒక్కరికీ వైయస్సార్ భరోసా పింఛన్లు అందేలా చూడాలని నగర మేయర్ ఎస్.అముద వార్డు కార్యదర్శులకు సూచించారు. గురువారం మేయర్ 39వ వార్డు పరిధిలో పర్యటించారు. వివిధ కారణాలతో పింఛన్ నిలిచిపోయిన లబ్ధిదారులకు సంబంధించి క్షేత్రస్థాయిలో వార్డు కార్యదర్శులతో కలిసి పరిశీలన జరిపారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిలిచిపోయిన పెన్షన్లలో సమస్యలను గుర్తించి వాటిని ఎలా పరిష్కరించుకోవాలో లబ్ధిదారులకు వివరించడంతో పాటు వారికి అవసరమైన సహకారాన్ని అందించి మళ్లీ పింఛన్‌కు అర్హత పొందేలా చూడాలని వార్డు కార్యదర్శులను ఆదేశించారు. అన్ని అర్హతలుండి.. పింఛను రాలేదని ఏ ఒక్కరూ ప్రశ్నించడానికి వీలు లేకుండా పారదర్శకంగా పింఛన్ల ప్రక్రియ చేపట్టాలన్నారు. కార్యక్రమంలో 39వ వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది పనితీరుపై మండిపడ్డ ఎంపీపీ

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీడీవో అధ్యక్షతన సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పనితీరుపై ఎంపీపీ మొగసాల రెడ్డప్ప మండిపడ్డారు. బేలుపల్లి సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ పవిత్ర, పంచాయతీ కార్యదర్శి బాలాజీ గైరుహాజరు అవుతున్నారని, అంతేకాక వివిధ పంచాయతీలలోని పనిచేస్తున్న ప్రభాకర్, చంగల్‌రావు వీఆర్వో తీర్థం సూర్యకళ, అలపల్లి రామచంద్ర సర్వేర్ ఇకపై సక్రమంగా పనిచేయకపోతే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయాల్లో రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రతి ఉద్యోగి ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీదారుల

సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీపీ

నుంచి అర్జీలను స్వీకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి అర్జీదారులకు రిసిప్ట్ ఇవ్వాలని ఎంపిడిఓ సూచించారు. మండల పరిధిలో ఇప్పటి వరకు మంజూరైన జగనన్న గహనిర్మాణ పనులకు సబంధించి ఫస్ట్‌పేస్‌లో 1370, రెండో పేస్‌లో 670, మూడో పేస్‌లో 374 ఇళ్లు మంజూరైనట్లు హౌసింగ్ ఏఈ స్వామిదాస్ తెలిపారు. మండల ఎంపీపీ మొగసాల రెడ్డప్ప మాట్లాడుతూ గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో గుర్తించి తెలియజేయాలన్నారు. ఎంపిడిఓ రాజేంద్ర బాలాజీ, తహశీల్దార్ కుమారస్వామి, జెడ్‌పిటిసి కేశవులు, ఎంపిపి మొగసాల రెడ్డప్ప, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉగాది నాటికి 5 లక్షల ఇళ్లు లబ్ధిదారులకు అప్పగించాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలలో భాగంగా ప్రవేశపెట్టిన పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసి ఉగాది నాటికి ఐదు లక్షల ఇళ్లను పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో అన్నారు. గురువారం రాజధాని నుంచి రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న పలు కార్యక్రమాలకు సంబంధించి ప్రధానంగా రెవెన్యూ, అగ్రికల్చర్, హార్టికల్చర్, పశుసంవర్ధక శాఖ, గహనిర్మాణాలు, గ్రామ మరియు వార్డు సెక్రటేరియట్, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై వీడియోకాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ క్రాఫ్ బుకింగ్ రబి సీజన్లో 100శాతం పూర్తిచేయాలని అర్హత ఉన్న రైతులందరికీ ఈ కేవైసీ, ఈ క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా చేసి రానున్న రోజుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. మైక్రో ఇరిగేషన్, డ్రిప్‌కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక పరికరాల అమరికా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. గడపగడపకు మనప్రభుత్వంలో భాగంగా క్షేత్రస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల ద్వారా వస్తున్న అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రజాప్రతినిధులు సూచించిన మేరకు సంబంధిత పనులను పూర్తిచేయడంలో మరింత శ్రద్ధ చూపాలనిన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్యం విషయంలో చిన్నపిల్లల నుంచి గర్భిణీ స్త్రీల వరకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, మంచి పోషకాలున్న ఆహారం ఇవ్వడం ద్వారా గర్భంలో ఉన్న బిడ్డలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడడం, పిల్లలలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడడం జరుగుతోందన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు మరింత సహాయక బందాలకి మరింత సహాయం అందేలా చూడాలన్నారు. మహిళా సంఘాలకు చిన్నచిన్న వ్యాపారస్తులకు వారి వ్యాపారం మరింత వద్ధి చెందేలా అన్నివిధాల ఆదుకోవాలన్నారు. మత్స్య సంపదను అమ్ముకోవడానికి పలు ప్రాంతాలలో దుకాణాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రబీ సీజన్లో ఈక్రాఫ్ బుకింగ్ చేయాలని ఏదైనా సమస్యలు వస్తే రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ ఎం.హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్‌లు పాల్గొన్నారు.

వారం పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

నగర పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం వారం రోజుల పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని నగరకమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. ప్రధానంగా నిల్వ నీటి ప్రాంతాల్లో దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ, పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణపై నగరపాలక కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, జిల్లా మలేరియా విభాగం అధికారులతో కమిషనర్ ప్రత్యేకసమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో డెంగ్యూ, టైఫాయిడ్ వంటి జ్వరాల కేసులు నమోదు కావడంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రధానంగా నివాసాల మధ్య ఖాళీప్రాంతాల్లో నిల్వనీటిని తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, దోమ లార్వాల నియంత్రణకు ఆయిల్ బాల్స్ క్రమం తప్పకుండా వేయాలన్నారు. పగటిపుట ఫాగింగ్ ప్రక్రియ పక్కాగా చేపట్టాలని, ప్రతిఇంటి వద్ద ఫాగింగ్, మురుగునీటి కాలువల్లో స్ప్రేయింగ్ చేయాలన్నారు.

ఫాగింగ్‌పై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్డు పరిధిలోని హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలాలను శుభ్రం చేయించాలని, అవసరమైతే నోటీసులు జారీచేయాలన్నారు. వాలంటీర్లు తమ పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. పారిశుధ్య, బ్లాగింగ్, అవగాహన కార్యక్రమాలు, హోటళ్ల తనిఖీలకు సంబంధించి రోజువారి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో ఎంహెచ్ఓ డాక్టర్ లోకేష్, జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకానాథం, నరసింహ, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ప్రజలపై విద్యుత్ భారాలు

ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమం

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్మార్ట్, ప్రీపెయిడ్, ట్రూఅప్ ఛార్జీల పేరుతో వినియోగదారులపై వేలకోట్ల భారాలు మోపుతున్నారని, వాటిని ఆపకపోతే రాష్ట్రంలో మరో విద్యుత్ ఉద్యమం నిర్వహించాల్సి వస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలపై వేలకోట్ల భారాలు మోపుతున్న ప్రభుత్వం అదానీ, అంబానీలకు దారాధత్తం, ఈఆర్‌సి అనుమతి లేకుండా మీటర్ల కొనుగోలు హిందూజాలకు 1200కోట్లు కట్టబెట్టే యత్నం చేస్తున్నారని అన్నారు. విద్యుత్ భారాలపై వినియోగదారులు ప్రశ్నించాలని, ట్రేడ్‌యూనియన్లు, ప్రజాసంఘాలు ముందుకొచ్చి పోరాడాలని కోరారు. వ్యవసాయ మీటర్ల వినియోగదారులపై ఆరువేల కోట్ల భారం పడుతుందని తెలిపారు. రెగ్యులేటరీ కమిషన్ అనుమతి లేకుండా మీటర్ల కొనుగోలు చేయరాదని, అయినా ఏకపక్షంగా కొనుగోలు చేశారని తెలిపారు. దీన్ని కమిషన్ ముందుకు వచ్చి విచారించాలని, అలాగే హరిత ఎనర్జీ పేరుతో 75 వేల ఎకరాలను అదానీకి కట్టబెట్టేందుకు ప్రభుత్వం పూనుకుంటోందని వివరించారు. మోడీ ఆదేశాల మేరకే రాష్ట్రం ఈ చర్యలు తీసుకుంటోందని, మన్యం, అల్లూరి జిల్లాల్లో గిరిజనులను రోడ్డున పడేసేందుకు రాష్ట్రం సిద్ధమైందని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. అదానీకి భూములు ఇవ్వొద్దని వారు డిమాండు చేశారు. ఎవరైనా పరిశ్రమలు పెడతామంటే ఇప్పటికే సేకరించిన భూములున్నాయని వాటిని ఇవ్వొచ్చని అన్నారు. 200 యూనిట్లు వినియోగించే వారికి స్మార్ట్ మీటర్లు పెడతామంటున్నారని, ఒక్కో మీటరు 13 వేల నుండి 14 వేల వరకూ ఖర్చవుతుందని అంటే సుమారు పదివేల కోట్ల రూపాయలు ప్రజలపై భారం పడుతుందని తెలిపారు. 1.20కోట్ల మంది వినియోగదారులకు మీటర్లు పెట్టడం వల్ల వినియోగదారులకుగానీ, డిస్కమ్‌లకు గానీ ఉపయోగం లేదని పేర్కొన్నారు. విదేశీ కంపెనీలతో జాయింట్ వెంచర్ నిర్వహిస్తున్న అదానీ, అంబానీలకు ఉపయోగమని వివరించారు. ప్రజల నుండి భారాల పేరుతో వసూలు చేసేమొత్తాన్ని వారికి కట్టబెడుతున్నారని అన్నారు. ఇవి కాకుండా ట్రూఅప్ ఛార్జీల పేరుతో ఏడాదికి మూడు వేల నుండి ఐదువేల కోట్లు భారం విధిస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఇంకా భారాలు మోపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిందన్నారు. ట్రూఅప్ ఛార్జీలు అనేది అసమంజసమైనదని, ఆ పేరుతో వేలకోట్లు వసూలు చేయడం సరికాదని తెలిపారు. ఇదే పద్ధతి కొనసాగితే రాష్ట్రంలో తీవ్రమైన పరిస్థితులు ఏర్పడతాయని, దీనిపై వినియోగదారులు తిరుగుబాటు చేయాలన్నారు. ట్రేడ్ యూనియన్లు, ప్రజాసంఘాలు ముందుకొచ్చి ప్రతిఘటించాలని కోరారు. గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచిన చంద్రబాబు ఇప్పటికీ భయపడుతున్నారని, జగన్ మోహన్‌రెడ్డి 'కొత్త పిచ్చోడు పొద్దు ఎరగడు' అన్నట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పి జగన్ మాట తప్పారని పేర్కొన్నారు. 200యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ఇస్తామన్న హామీని నిలబెట్టుకోకపోగా దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతేడాది విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.1400కోట్ల భారం మోపారని, 2014 నుండి 2019 వరకూ ట్రూఅప్ పేరుతో రూ.2900 కోట్లు 36 నెలలపాటు వసూలు చేస్తున్నారని తెలిపారు. 2019 తరువాత మూడు నెలలకోసారి పెంచే దిశగా ప్రతిపాదనలు పెట్టారని పేర్కొన్నారు. ఇవి కాకుండా అదనపులోడు డిపాజిట్ల పేరుతో భారాలు వేశారని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు ఉచిత విద్యుత్ కోత పెట్టారని విమర్శించారు. ఉచితం పేరుతో వ్యవసాయ విద్యుత్‌కు ఎసరు పెట్టారన్నారు. ఫెర్రో ఎల్లాయిస్‌పై రూ.790 కోట్ల భారం వేశామని చెబుతూ మిగిలిన అంశాలను వివరించలేదని, ఇప్పటికే రూ.13వేల కోట్ల లోటు చూపించారని, దీన్ని ఎలా పూడ్చుకుంటారో స్పష్టం చేయలేదని తెలిపారు. దొడ్డిదారిన ప్రజల నుండే వసూలు చేస్తారనే అనుమానాలు కలుగుతున్నాయని వివరించారు. విద్యుత్ సంస్కరణలు పూర్తిగా విఫలం అయ్యాయని, వాటినే బిజెపి అమలు చేస్తోందని వైసిపి తూచ తప్పకుండా అడుగు మందుకేసి అమలు చేస్తోందని తెలిపారు. విద్యుత్ రంగంలో కార్పొరేట్ అవినీతికి జరుగుతోందని, 7000 మెగావాట్ల కోసం అదానీ కంపెనీలో సెకీ ద్వారా అడ్డగోలు ఒప్పందం చేసుకుందని తెలిపారు.

బిఎస్ఎన్ఎల్ ద్వారా తక్కువ ధరలకే ఫైబర్ నెట్

ప్రజాశక్తి- గంగాధరనెల్లూరు :

బిఎస్ఎన్ఎల్ సంస్థ ద్వారా తక్కువ ధరలకే భారత ఫైబర్‌నెట్ సేవలు లభిస్తున్నట్లు చిత్తూరు జేటీవో సిద్దయ్య పేర్కొన్నారు. గంగాధరనెల్లూరు బిఎస్ఎన్ఎల్ ద్వారా గురువారం ప్రత్యేక మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భారత్ ఫైబర్‌నెట్‌లో 449, 599, 799 రూపాయలకే 30,60,100 స్పీడ్‌తో వినియోగదారులకు అందుబాటులో ఫైబర్ నెట్ సేవలు ఉన్నాయన్నారు. రూ.250లు సిమ్‌ని ప్రత్యేక ఆఫర్‌లో వంద రూపాయలకే బిఎస్ఎన్ఎల్ చేస్తున్నామని, 45 రోజులు కాల పరిమితితో పాటు ప్రతిరోజు 2జీబీ అందుబాటులో ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకఆఫర్ ద్వారా కొత్తగా 61సిమ్‌లను విక్రయించామన్నారు. ఇతర నెట్వర్క్‌ను వాడుతున్న 6 మంది బిఎస్ఎన్ఎల్‌కు మార్చుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఈ నరసింహారెడ్డి, కోఆర్డినేటర్ జీవరత్నం పాల్గొన్నారు.

నేడు డిప్యూటీ సీఎంచే ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలో డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామి చేతుల మీదుగా శుక్రవారం బ్రాహ్మణపల్లె పంచాయతీలో సచివాలయం, రైతు భరోస కేంద్రం, వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని.. గురువారం మండలం పార్టీ అధ్యక్షులు పేట ధనంజయరెడ్డి తెలిపారు. అనంతరం కమ్మకండ్రిగ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు.

తహశీల్దారుకు ఘన సన్మానం

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల తహసీల్దారు బాబును గురువారం జడ్పీటీసీ సభ్యుడు అన్బలగన్, వైస్ ఎంపీపీ శేఖర్‌యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మండలంలోని రైతులకు అందుబాటులో ఉండే రెవెన్యూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గాండ్ల సంఘం అధ్యక్షులు మృతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గాండ్ల సంఘం అధ్యక్షులు నటరాజన్ గురువారం ఆయన స్వగృహం సంతపేటలో మృతిచెందారు. ఆయన మృతదేహాని చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు సందర్శించి నటరాజన్ కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాండ్ల సంఘం అభివృద్ధి కోసం అనేక కార్యక్రమలు నిర్వహించడంతో పాటు పలు సేవాకార్యక్రమాల్లో ఉత్సహంగా పాల్గొనే నటరాజన్ మృతి గాండ్ల సంఘానికి తీరని లోటన్నారు.

సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఇన్చార్జ్ ఎంపిడిఓ హరిప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సంక్రాంతిపల్లి సచివాలయంలో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ కార్యక్రమాలు అందే విధంగా చూడాలని ఉద్దేశమే సచివాలయ వ్యవస్థని అన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు మంజూరు

పూతలపట్టు: మండలానికి నూతనంగా మంజూరైన 282 పింఛన్లు తేనేపల్లి సచివాలయంలో గురువారం ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో 8236 లబ్ధిదారులకి రెండు కోట్ల 19 లక్షల 61 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంపీపీ కుమారి, జెడ్‌పిటిసి దేవిక, పెనుగొండ వైసీపీ పరిశీలకులు తలుపులు బాబురెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు జయచంద్ర రెడ్డి, సర్పంచులు రాధా, చిట్టెమ్మ, ఎమ్మెస్ మనీ, తదితరులు పాల్గొన్నారు.

'అవును మా మంత్రి పుడింగే'

'ముడా' ఛైర్మన్ వెంకటరెడ్డి యాదవ్

ప్రజాశక్తి- పుంగనూరు: అవును మా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు పుడింగే అని మూడ ఛైర్మన్ నల్లబాల వెంకటరెడ్డి యాదవ్ అన్నారు. వైయస్సార్ పెన్షన్ పథకం పంపిణీ కార్యక్రమంలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై అప్పుడప్పుడు చేస్తున్న వ్యాఖ్యలకుపై తీవ్రంగా స్పందించారు. చిత్తూరు ఉమ్మడి జిల్లా ఉన్నప్పుడు నుంచి ఎప్పుడైనా తెలుగుదేశం పార్టీ అత్యధిక సీట్లు సాధించారా లేదు కదా... రామచంద్రారెడ్డి కాంగ్రెస్‌పార్టీలో ఉండి డిసిసి అధ్యక్షులుగా ఉన్నప్పుడు కానీ.. ఎప్పుడైనా ఈ జిల్లాలో తెలుగుదేశం పార్టీ అత్యధిక సీట్లు సాధించిన దాఖలాలు లేవన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ పూర్తిగా విఫలమైందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మా మంత్రి చిత్తూరు జిల్లాను ఎప్పటికైనా శాసిస్తాడని, ఆయన ఆధ్వర్యంలో అత్యధిక సీట్లు సాధిస్తామని,మా మంత్రి పుంగనూరు పుడంగి గానే ఎప్పటికీ ఉంటాడని గుర్తించుకోవాలన్నారు.

మృతురాలి కుటుంబానికి సహాయం

ప్రజాశక్తి- వెదురుకుప్పం

మండలంలోని ధర్మాచెరువు ఎస్సీ కాలనీలో విద్యుత్ తీగలు తగిలి మతి చెందిన గీత కుటుంబీకులను జడ్పీటీసీ చలంపాళ్యం సుకుమార్, ట్రాన్స్ కో ఏఈఈ రామాంజనేయులు గురువారం పరామర్శించారు. ట్రాన్స్ కో సిబ్బంది ఇచ్చిన రూ. 1,10,000లన జడ్పీటీసీ చేతుల మీదుగా అందజేశారు.

85వ రోజు కొనసాగిన అన్నదానం

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరులో అన్న క్యాంటీన్‌లో 85వ రోజు అన్నదానం కొనసాగింది. మండలంలోని పాపిరెడ్డిపల్లె పంచాయతీ తిమ్మిరెడ్డిపల్లెకు చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కామసాని విజయకుమార్‌రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకుని పలువురు టీడీపీ నేతలతో కలిసి 150 మంది పేదలకు అన్నక్యాంటిన్‌లో అన్నదానం చేశారు. కార్యక్రమంలో వెంకటేష్ స్వామిదాస్, ఉమేష్‌రెడ్డి, యాగమరెడ్డి, బాబునాయుడు, మునిరాజుల యాదవ్, బుజ్జి బాబు, ఉలగనాథం, జాన్ పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు వద్దు

ప్రజాశక్తి- పెద్దపంజాణి

టిడిపి నాయకులు, ఎమ్మెల్యేపై చేస్తున్న వ్యక్తిగత విమర్శలు మాని, ప్రజల మధ్య తేల్చుకుందామని మండల వైసీపీ నాయకులు హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ గడపగడపకు మీఎమ్మెల్యే కార్యక్రమాన్ని తలపెట్టి నియోజకవర్గంలో మండలంలోని ప్రతి గడపకు వెళ్లి ప్రజాసమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నారని అన్నారు. మండలంలో వీరప్పల్లి పంచాయతీలో పలు అభివద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వెంకటేగౌడ చొరవతో రూ.8,25,85,880కోట్ల పైగా ఖర్చుచేసి పంచాయతీని అభివద్ధి చేస్తున్నారని ఏంసి డైరెక్టర్ ఎర్రబల్లి శ్రీనివాసులు అన్నారు. ఇకపై ఎమ్మెల్యేపై వైసీపీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసంక్షేమ పాలన సాగిస్తుంటే, టిడిపి నాయకులు విమర్శించడం సబబు కాదని అన్నారు. ఎంపీపీ రెడ్డప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి, జిల్లాకార్యదర్శి తమ్మిరెడ్డి, ఏఎంసి డైరెక్టర్ ఎర్రబెల్లి శ్రీనివాసులు, సర్పంచులు రవికుమార్, రమేష్ బాబు, అఖిల జాఫర్, ఎంపీటీసీ క్రిష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి

ప్రజాశక్తి -యాదమరి

రైతులు సాగు పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి పొందవచ్చునని ఏడీఏ ఉమా సూచించారు. గురువారం మండలపరిధిలోని 184 గొల్లపల్లి మాదిరెడ్డిపల్లి సచివాలయ పరిధిలో రబీ పంట నమోదును పరిశీలించారు. ప్రతి రైతు తాము పండించే పంటను ఈ క్రాఫ్ట్‌లో నమోదు చేయాలని ఆర్బికే సిబ్బందికి సూచించారు. రైతులు పండించిన పంటలు ఈ క్రాఫ్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ప్రతిరైతు భూసార పరీక్షల ద్వారా రైతులు వారి భూముల స్థితిగతులను తెలుసుకోవాలన్నారు. వాటికి కావలసిన పోషకాలు వ్యవసాయ అధికారుల, సూచనలు సలహాలతో అధిక దిగుబడిని పొందవచ్చునని తెలిపారు. ఆర్‌బికె సిబ్బంది రైతులు పండించే పంటలను క్షేత్రస్థాయిలో ఆర్‌బికే సిబ్బంది రైతుల పొలాల్లో పర్యటించి చీడపీడలపై, సలహాలు సూచనలు తెలియజేయాలని తెలిపారు. అనంతరం 184 గొల్లపల్లి ఆర్బికే కేంద్రంలో రికార్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి చరిత అగ్రికల్చర్ అసిస్టెంట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - కార్వేటినగరం:

ఆలయాల అభివద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. గురువారం టీటీడీ ఆధీనంలో ఉంటున్న శ్రీవేణు గోపాలస్వామి ఆలయ ఆవరణంలోని టీటీడీ కళ్యాణ మండపంలో అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో ఆలయాల అభివద్ధి పనులు పరుగులు తీస్తోందని తెలిపారు. కళ్యాణ మండపంలో అదనపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.38లక్షలు టీటీడీ నుంచి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అదేవిధంగా స్కంధ పుష్కరిణీలో నీరాలి మండపం నిర్మాణానికి రూ.కోటీ 20లక్షలు, అలాగే పుష్కరిణీ చుట్టూ పార్కు నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరు చేయించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. అలాగే మంత్రి చొరవతో ఎండోమెంట్ శాఖ నుంచి కొటార్వేడు గ్రామంలో వెలసి ఉన్న శ్రీఆగస్త్రీశ్వరస్వామి ఆలయ పునర్నిమాణానికి రూ.92లక్షలు మంజూరు చేయించిన ఘనత ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామికే దక్కిందన్నారు. అనంతరం భూమిపూజా కార్యక్రమాలు చేపట్టి అదనపు గదుల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, టిటిడి ఏఈ, ఉపసర్పంచ్ శేషాద్రి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రామిరెడ్డి, నాయకులు డిల్లిరెడ్డి, ధనశేఖర్ వర్మ, పలువురు పాల్గొన్నారు.

IN THE COURT OF THE CHAIRMAN
M.A.C.T. DISTRICT JUDGE
AT : NALGONDA.
I.A.NO. 1721 OF 2022(New)
I.A.NO. 482 OF 2019 (OLD)
IN
O.P.NO. 274 OF 2015

Between:
Surakanti Narsamma and others.
...Petitioners/ Petitioners.
A N D
Tirumalarju Suresh Babu and others.
...Respondents/Respondents.

To,
R4,
Gundala Geetha W/o. Sekhar, Aged; Major,
R/o. D.No. 15-265, Upsatire,
Srirama Nagar colony, Chitoor town and District, Andhra Pradesh State.
(Owner of the Mahidnra Car bearing No. AP-03-BH-0551)

Take notice that the petitioners have filed the above **I.P** to implead the proposed Respondent **No. 4** as respondent **No. 4** in the **O.P** and said **I.A** is posted to **19-01-2023** for your appearance.

Hence you are hereby directed to appear in person or through Advocate before the court on **19-01-2023** at **10:30 A.M**. without fail failing which the matter will be decided against you as per law.

(BY ORDER OF THE COURT)
Nalgonda.
Dt.05-01-2023

SIRIGIRI VENKAT REDDY
JANIGALA RAVI KUMAR.
Advocates,
Plot. No. 73, Dwaraka Nagar,Gollaguda,
Nalgonda - 508001. Cell No. 9951831005